పాలకుర్తిలోని రైతు ధర్నాకు తరలుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

రైతు ధర్నాకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

దేవరుప్పుల, మే 16 : రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో పేరుకు పోయిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనాలని రైతులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో వారికి మద్దతుగా బీఆర్‌ఎస్ పక్షాన ధర్నాలు చేస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ తెలిపారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు పాలకుర్తిలో గురువారం నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్ర బెల్లి సూచనలతో దేవరుప్పుల మండలం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొన కపోగా బోనస్‌పై నాలుక మర్లేసిన కాంగ్రె స్ సర్కారు తీరుకు వ్యతిరేకంగా నిరస నలు చేస్తున్నట్లు తెలిపారు. రైతన్నలకు బీఆర్‌ఎస్ పార్టీ భరోసాగా నిలుస్తుందన్నా రు. రైతుకిచ్చిన ఏ ఒక్క మాటను రేవంత్ రెడ్డి నిలుపుకోలేదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు జోగు సోమనర్స య్య, ఏల సుందర్, అనంతోజు కృష్ణమూ ర్తి, తోటకూరి కిష్టయ్య, తీగల సత్త య్య, శీల తిరుమలేశ్, బాసిపాక అబ్బ య్య, చింతల పరశురాములు పాల్గొన్నారు.

జనగామకు తరలిన పట్టభద్రులు

బచ్చన్నపేట, మే 16 : జనగామ మండలం పసరమడ్ల ఉషోదయ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన పట్టభ ద్రుల సమావేశానికి మండలం నుంచి ప్రజాప్రతినిధులు, పట్టభద్రులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక సందర్భంగా నిర్వహించిన ఈ సమావేశా నికి బీఆర్‌ఎస్ బలపర్చిన అభ్యర్థి రాకేశ్‌రెడ్డి హాజరు కాగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మండలం నుంచి తరలిన వారిలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, వైస్‌చైర్‌పర్సన్ మద్ది కుంట రాధ, డైరెక్టర్లు, బీఆర్‌ఎస్ నేతలు, పట్టభద్రులు బావండ్ల కృష్ణంరాజు, కల్లూరి అనిల్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, రాములు, బాలచందర్, వడ్డేపల్లి ఉపేంద ర్‌రెడ్డి, నరేందర్, షబ్బీర్, ముశిని రాజు గౌడ్, బాబుగౌడ్, గంగం సతీశ్‌రెడ్డి, కరు ణాకర్, శశిధర్‌రెడ్డి, హరిప్రసాద్, గాలి తిరుపతి, కనకయ్య, ఆజాం, సిద్ధారెడ్డి, ఫిరోజ్, కిష్టయ్య, కోడూరి శివకుమార్ గౌడ్, రామాంజనేయులు, మల్లేశం, శ్రీధర్, వినయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జనగామ డీఈవో కే రాము

పట్టుదలతో చదవాలి : డీఈవో రాము

జనగామ చౌరస్తా, మే 16 : పట్టుద లతో చదివి, లక్ష్యాన్ని చేరుకోవాలని జన గామ జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము సూచించారు. జిల్లా కేంద్రంలోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో నెల రోజులుగా టీపీటీ ఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్న టెట్ 2024 శిక్షణ ముగింపు కార్యక్రమం గురువారం జరి గింది. ముఖ్య అతిథిగా డీఈవో హాజరై మాట్లాడుతూ రేపటి తరాన్ని ఉన్నత లక్ష్యా లవైపు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. నిరుద్యోగులు, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉచితంగా టెట్ శిక్షణ ఇవ్వడంతోపాటు మోడల్ టెట్ నిర్వ హించడం అభినందనీయమని టీపీటీఎఫ్ బాధ్యులను కొనియాడారు. అభ్యర్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్య క్షుడు లక్ష్మయ్య, ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రంరెడ్డి నర్సింహారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డీ శ్రీనివాస్, సెక్టోరల్ అధి కారి తోట రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లనాగుల రాజు, యాదగిరి, సునంద, వజ్రయ్య, అంకుశావలి, శ్రీరాం, శ్రీహరి, రాజేందర్, రాజారెడ్డి, లక్ష్మణ్, గణేశ్, నాగ భూషణం, రాజయ్య, శ్రీనివాసాచారి, నర్సింగరావు, నాగేందర్, శోభన్‌బాబు, రాజు, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

అవార్డుల కోసం దరఖాస్తులు

ఖిలావరంగల్, మే 16: ఆపదలో ఉన్న బాల బాలికలను రక్షించిన బాలలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యుల నుంచి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కోసం దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి హైమావతి తెలిపారు. అలాగే, నూతన ఆవిష్కరణలు, అసాధారణ ప్రతిభా పాటవాలు, ఆటలు, కళలు, సాహిత్యం, సామాజిక సేవ, ధైర్య సాహసాలు తదితర అంశాల్లో అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఐదేళ్ల నుంచి 18ఏళ్లలోపు బాలబాలికలు, స్వచ్ఛంద సంస్థలైతే ఏడేళ్లు ఆపైన బాలబాలి కలు జూలై 31లోగా అవార్డు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, KATTA VANI (New Name), previously called ANITHA BETHI (Old Name), and residing at H.No. 2-10-893/302, 4th Floor, PJR Towers, SBH Colony, Near: Telanganga Chowrasta, Waddepally, Hanamkonda, Hanumakonda Dist.- 506370, T.S., India, and solemnly declare.

CHANGE OF NAME
I, GUNJALA LAXMI (New Name), previously called SREELAKSHMI K (Old Name), and residing at H.No. 2-4-1206/6/A, Vidyanagar, Hanamkonda Mandal, Hanumakonda Dist.-506001, T.S., India, and solemnly declare.

CHANGE OF NAME
I, KATTA VENKATESWER REDDY, S/o. KATTA INDRASENA REDDY (New Name), previously called K VENKATESHWARA REDDY (Old Name), and R/o. H.No. 2-10-893/302, 4th Floor, PJR Towers, SBH Colony, Near: Telanganga Chowrasta, Waddepally, Hanamkonda, Hanumakonda Dist.- 506370, T.S., India. and solemnly declare. both are same.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, పక్కన అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, మే 16 : జిల్లాలో చేపట్టిన అభి వృద్ధి పనుల్లో మరింత వేగం పెంచాలని జనగామ కలె క్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి పలు అభివృద్ధి అంశా లపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 267 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో 263 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా తాగునీరు, టాయి లెట్స్, విద్యుత్, ప్రహరీ, గేట్ ఇతర మౌలిక వసతులు కల్పించడానికి అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 25లోపు ఆ పెండింగ్ పనులను పూర్తి చేయా లని ఆదేశించారు. ప్రతి బుధవారం జిల్లాలోని అంగన్ వాడీ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు సందర్శించి పర్యవేక్షించాలన్నారు. గర్భిణులు, పిల్లలకు అందించే పోషకాహారంపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కంది పప్పు, గుడ్లు, పాల నాణ్యతను ఎప్ప టికప్పుడు పరిశీలించాలని సూచించారు. పాఠశాల వి ద్యార్థులకు స్వయం సహాయక బృందాలు కుట్టే యూ నిఫాం పనులు జూన్ 5లోపు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఉపాధిహామీ పనులు వేగవంతం చేయాలని, కూలీలకు రూ.200 రేటు పెంచాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

జిల్లాలో అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సూచిం చారు. ఓపీఎంఎంఎస్ ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో ఎప్పటిక ప్పుడు రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరా లను పొందుపర్చాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీసీఎస్‌వో రోజారాణి, సివిల్ సప్లయ్ డీఎం ప్రసాద్, డీఈవో రాము, డీఏవో వినోద్‌కుమార్, ఉద్యాన శాఖ అధికారి కేఆర్ లత, డీఎంవో నరేంద్ర, బీసీ అభివృద్ధి అధికారి బీ రవీందర్, మండల స్పెషల్ ఆఫీ సర్లు, ఈఈలు, డీఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో డీఎస్ వెంకన్న

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో

జఫర్‌గఢ్, మే 16 : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జఫర్‌గఢ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న గురువారం పరిశీలించారు. విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం తదితర సదుపాయాలను పరిశీలించారు. తహసీల్దార్ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

13 మందికి జరిమానా

పోచమ్మమైదాన్, మే 16: వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 13మందికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి గురువారం రూ. 13,900 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ కె.శ్రీధర్ తెలిపారు. లైసెన్స్ లేకుం డా వాహనం నడిపిన ఒకరికి రూ. 500 జరిమానా విధించారన్నారు.

తొర్రూరు(జే)లో రెండు నెలలుగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యం రాశులు

కొనుగోలు కేంద్రాల్లో రైతుల గోస!

- పేరుకుపోయిన ధాన్యం రాశులు
- ప్రభుత్వ నిర్లక్ష్యంతో రెండు నెలలుగా కొనసాగుతున్న కేంద్రాలు
- వానతో అన్నదాతలు ఆగమాగం
- పట్టించుకోని పాలకులు, అధికారులు

పాలకుర్తి రూరల్, మే 16 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు గోస పడుతున్నారు. ధాన్యం రాశులు పేరుకుపో వడంతో వానలతో ఆగమవుతున్నారు. మండ లంలోని తొర్రూరు(జే), గూడూరు గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా కొనసాగుతున్నాయి. తొర్రూ రు(జే)లో మార్చి 28న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దాదాపు రెండు నెల లు గడుస్తున్నా ఈ కేంద్రంలో ధాన్యపు రాసులు ఇంకా ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యమో.. ప్రభుత్వ వైఫల్యమో తెలియదు గానీ రైతులు మాత్రం వానకు ఆగమవుతున్నారు. ఇంకా సుమారు రెండు మూడు లారీల ధాన్యం కొను గోలు కేంద్రంలోనే ఉంది. గూడూరులోనూ అదే పరిస్థితి నెలకొంది. అధికారులు, పాలకులు తక్ష ణమే స్పందించి త్వరగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని రైతులు కోరుకుంటున్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే సహించం

- ప్రజలకు సేవ అందించడమే ప్రధాన ధ్యేయం
- డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్
- పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ

లింగాలఘనపురం, మే 16 : సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేం ద్రాన్ని(పీహెచ్‌సీ) ఆయన గురువారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని గదులు, బెడ్‌లను పరిశీలించారు. ప్రజలకందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. మందుల సరఫ రాపై ఆరాతీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజ లకు సేవలందించడమే ప్రధాన ధ్యేయంగా సిబ్బంది ప్రవర్తించాలన్నారు. కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రభుత్వ దవాఖానల్లో సేవలు అందుతున్నాయన్నారు. పీహెచ్‌సీకి అవసరమైన సహాయ సహకారాలను తాను అందిస్తానన్నారు. వైద్యవృత్తి పవిత్రమైందని, సేవ చేసి ప్రజల మన్ననలను పొందినప్పుడే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి కరుణా కర్‌రాజు, డాక్టర్ భాస్కర్ పాల్గొన్నారు.

జనగామలో డెంగీ నివారణ దినోత్సవ ర్యాలీ

జనగామ చౌరస్తా : జనగామలోని బస్తీ దవాఖాన వైద్యాధికారుల ఆధ్వర్యంలో గురు వారం డెంగీ నివారణ దినోత్సవ ర్యాలీని ఘ నంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీశ్‌రాజ్ హాజరై మాట్లాడుతూ డెంగీ నివారణ కోసం దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి శుక్రవా రం డ్రైడే పాటించాలని సూచించారు. అనం తరం బస్తీ దవాఖాన వైద్యాధికారుల ఆధ్వ ర్యంలో చేపట్టిన ర్యాలీని డీఎంహెచ్‌వో జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రో గ్రాం అధికారులు డాక్టర్ పీ కరుణాకర్ రాజు, డాక్టర్ పీ అశోక్‌కుమార్, డాక్టర్ భాస్కర్, వైద్యాధికారులు శ్రీతేజ, డాక్టర్ మౌనిక, సామాజిక ఆరోగ్య అధికారి రెహమాన్, రఫీక్, ఏఎన్‌ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్

జనగామ చౌరస్తా : డెంగీ నివారణ ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు

ఇరుకుగా ఉన్న క్యాజువాలిటీలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్

ఇరుకు క్యాజువాలిటీతో ఇక్కట్లు

పోచమ్మమైదాన్, మే 16: వరంగల్ ఎంజీఎం దవాఖానలో క్యాజువా లిటీ ఇరుకుగా ఉండడంతో పేషంట్లకు ఇక్కట్లు తప్పడం లేదు. అత్యవసర సేవల కోసం పేషంట్లు ఎక్కువగా వస్తుండడంతో సరైన స్థలం లేక వైద్య సిబ్బంది సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఎంజీఎం ను 1250 పడకల వరకు విస్తరించినా వైద్య సదుపాయాలు అంతంతమాత్రంగా అందుతు న్నాయి. క్యాజువాలిటీని విస్తరించాలనే అధికారుల ఆలోచనలు కార్య రూపం దాల్చడం లేదు. 108 అంబులెన్స్‌ల ద్వారా తీసుకొచ్చిన రోగులతో క్యాజువాలిటీ స్థలం సరిపోవడం లేదు. దీంతో వైద్య సేవలందించడానికి డాక్టర్లు, వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతుంటారు. ఇదే సమయంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు రావ డంతో క్యాజువాలిటీ మరింత ఇరుకుగా తయారై కిక్కిరిసిపోతున్నది. మంత్రులు స్పందించి వైద్య సేవ లను మెరుగుపర్చాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కేయూ దూర విద్యా కేంద్రం సంయుక్త సంచాలకుడిగా గోపీనాథ్

హనుమకొండ చౌరస్తా, మే 16 : కేయూ దూర విద్యాకేంద్రం సంయుక్త సంచాలకుడిగా మైక్రోబయాలజీ విభాగ ఒప్పంద అధ్యాపకుడు బీవీ గోపీ నాథ్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గోపీ నాథ్ కేయూలో 2010వ సంవత్సరంలో పార్ట్ టైం అధ్యాపకుడిగా చేరారు. 15కి పైగా పత్రాలు వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సులో సబ్మిట్ చేశారు. 2005లో రాజీవ్‌గాంధీ నేషనల్ ఫెలోషిప్‌కు ఎంపికైన గోపీనాథ్ యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో దూరవిద్యా సెల్ కోఆర్డినేటర్‌గా, మైక్రోబ యాలజీ విభాగ ఇన్‌చార్జి హెడ్‌గా పనిచేశారు.

రోజూ స్ట్రాంగ్ రూంలను పరిశీలించాలి

24 గంటలూ రక్షణ ▪ రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్న వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

కాశీబుగ్గ మే 16: వరంగల్ ఎనుమాముల మార్కెట్ పరిధి లోని స్ట్రాంగ్ రూంలను ఏఆ ర్వోలు రోజూ పరిశీలించాలని రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశిం చారు. గురువారం ఆమె స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూంలకు సంబంధిం చిన లాగ్‌బుక్, సీసీ కెమెరాల పర్యవేక్షణకు సంబంధించిన వాచ్‌రూంలను కలెక్టర్ పరిశీ లించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్ట్రాంగ్ రూంలకు పక్కన ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, ఆయా స్ట్రాంగ్ రూంల సీసీటీవీ కవరేజ్ ఎల్ఈడీ స్క్రీన్లపై ప్రదర్శిస్తున్నామ న్నారు. పారదర్శకంగా, కట్టుదిట్టమైన భద్ర తతో జూన్ 4 వరకు దృశ్యాలను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించేలా చర్యలు చేపట్టామ న్నారు. స్ట్రాంగ్‌రూంల వద్ద 24 గంటలూ సాయుధ బలగాల రక్షణలో ఉంటుంద న్నారు. కలెక్టర్ వెంట డీటీ రంజిత్, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

పత్తిని మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

కాశీబుగ్గ, మే 16: సీసీఐ పత్తిని క్వింటాల్‌కు రూ.7020తో కొనుగోలు చేయా లని రైతు సంఘం నాయకులు శ్రీనివాస్, రాజయ్య డిమాండ్ చేశారు. గురువారం సీసీఐ మేనేజర్ అర్జున్ దవేకు వినతిపత్రం అందజేశారు. పత్తి వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తుండడంతో రైతులకు పెట్టుబడి రావడం లేదన్నారు. రైతుకు కనీస మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హంసారెడ్డి, సిరుల రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

బ్యాగ్ అప్పగింత

ఖిలావరంగల్, మే 16: పోగొట్టుకున్న బ్యాగ్‌ను తిరిగి బాధిత మహిళకు గురువారం మిల్స్‌కాలనీ పోలీసులు అప్పగించారు. సీఐ మల్లయ్య కథనం ప్రకారం.. బెల్లంపల్లికి చెందిన దుర్గం రాధ తన బంధువులతో కలిసి గురువారం ఖిల్లాను సందర్శించారు. తిరిగి వెళ్లే క్రమంలో బ్యాగ్ కనిపించకపోవడంతో మిల్స్ కాలనీ పోలీసులను ఆశ్రయించింది. ఎస్సై గోవ ర్ధన్, హోంగార్డు సాంబయ్య ఏకశిల పార్కులో వెతుకగా ఓ బెంచీ వెనకాల బ్యాగ్ లభించింది. దీంతో బ్యాగును ఆమెకు అప్పగించారు. అందులో రూ.6 వేల నగదు, బయోమెట్రిక్ మిషన్, విలువైన పత్రాలు ఉన్నాయి.

వల్మిడి హుండీ ఆదాయం రూ 2.08లక్షలు

హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

పాలకుర్తి, మే 16 : మండలంలో వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ2,08,843 వచ్చి నట్లు ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపా రు. 2023 డిసెంబర్15 నుంచి 2024 మే 16వరకు భక్తులు హుండీలో సమ ర్పించిన కానుకలను ఆలయంలో దేవా దాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బీ సుమతి పర్యవే క్షణలో గురువారం లెక్కించారు. కార్యక్ర మంలో ఆలయ సిబ్బంది, శ్రీలక్ష్మీ వెంక టేశ్వర సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

బచ్చన్నపేట, మే 16 : వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా మండల పరిధిలోని గ్రాడ్యు యేట్ ఓటర్లకు ఓటరు స్లిప్పులు వెంటనే పంపిణీ చేయాలని తహసీ ల్దార్ విశాలాక్షి సూచించారు. ఈ మేరకు గురువారం ఆమె మాట్లా డుతూ మండల పరిధిలో 1995మంది గ్రాడ్యుయేట్ ఓటర్లుగా ఉండగా రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వెల్లడిం చారు. బచ్చన్నపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు, బీఎల్‌వోలు సహ కారం అందించాలని కోరారు.

'ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి'

బచ్చన్నపేట, మే 16 : తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఇందుకు ఈ నెల 18న జరుగనున్న క్యాబి నెట్ సమావేశంలో చర్చించి అమలయ్యేలా కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండమల్ల రవి డిమాండ్ చేశారు. గురువారం ఆయన బచ్చన్నపేటలో విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 4 డీఏను వెంటనే విడు దల చేయాలని, ఒకే చోట మూడేళ్లు సర్వీసు పూర్తయిన నాన్ గెజిటెడ్ ఉద్యోగులను వెంటనే సాధారణ బదిలీలు చేయాలన్నారు. అసెంబ్లీ ఎలక్షన్ రెమ్యునరేషన్ సమానంగా ఇవ్వడం లేదని, ప్రస్తుతం లోక్ సభ ఎన్నికల్లో పని చేసిన వారందరికీ క్యాడర్ వారీగా రెమ్యునరేషన్ సమానంగా చెల్లించాలని కోరారు.

టాలెంటే కొలువుల సాధనకు వారధి

ప్రాంగణ నియామకాల్లో కేయూ వీసీ రమేశ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న కేయూ వీసీ రమేశ్

హనుమకొండ చౌరస్తా, మే 16 : కొలువుల సాధ నకు వారధి నైపుణ్యాలు మాత్రమేనని కాకతీయ విశ్వవి ద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ అన్నారు. విశ్వవిద్యాలయ మహిళా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య అధ్యక్షతన వరంగల్‌లోని మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ప్రాంగణ నియామకాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోటీ ప్రపంచంలో నిలబడాలంటే నైపుణ్యాలు అవసరమన్నారు. మారు తున్న టెక్నాలజీకి తగ్గట్టుగా నవీన నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని, కేవలం పుస్తకాలు, తరగతి గదికి పరిమితం కావద్దని సూచించారు. 120 మంది విద్యార్థినులు పా ల్గొనగా 80 మంది విద్యార్థినులు షార్ట్‌లిస్టు అయినట్టు వీరికి 17వ తేదీన ఇంటర్వ్యూ నిర్వహించటం జరుగు తుందని, ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్, వరంగ ల్‌లో పనిచేయాల్సి ఉంటుందని, వీరికి జెన్‌ప్యాక్ట్, హెచ్ నెక్స్ట్, పాత్రా, థ్రెట్స్, ఎస్ఆర్‌బీసీ నియామకాలు ఉం టాయన్నారు. నేడు కూడా ప్రాంగణ నియామకాలు కొనసాగుతాయని ప్రిన్సిపాల్ బి.ఎస్. ఎల్.సౌజన్య తెలి పారు. డాక్టర్ మధుశ్రీ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ భాగ్య లక్ష్మి, డాక్టర్ కే.కవిత, డాక్టర్ ఎ.రవీందర్, డాక్టర్ కుమా రస్వామి, డాక్టర్ ఎస్.జ్యోత్స్న, రజిత, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

యాదగిరి(ఫైల్)

రఘునాథపల్లి, మే 16 : గుండెపోటుతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం మండలంలోని కోమల్లలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన యాదగిరి(50) ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఉదయం పని మీద బయటకు వెళ్లి రోడ్డు మీదనే ఒక్కసారిగా కుప్ప కూలిపోయాడు. స్థానికులు గమనించి హైదరాబాద్‌కు తరలించగా దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక్క కుమార్తె ఉన్నారు.

హనుమాన్ దీక్షాపరుడి ఆత్మహత్యాయత్నం

కాంగ్రెస్ నాయకుడి వేధింపులే కారణం

కాశీబుగ్గ, మే 16: వరంగల్ 3వ డివిజన్‌కు చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడి వేధింపులు తట్టుకోలేక హనుమాన్ దీక్షాపరుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. 3వ డివిజన్ ఆరెపల్లి గ్రామానికి చెందిన బుద్దె చంద్రశేఖర్ హనుమాన్ దీక్ష తీసుకున్నాడు. పోలింగ్ రోజు బూత్ వద్దకు వెళ్లిన చంద్రశేఖర్‌ను స్థానిక కాంగ్రెస్ నాయకుడు, హనుమకొండ పీఏసీఎస్ మాజీ చైర్మన్ బుద్దె పెద్దన్న ఇక్కడకు ఎందుకు వచ్చావని దుర్భాషలాడాడు. మరోమారు 15న కూడా తిట్టడంతో మనస్తాపం చెందిన చంద్రశేఖర్ నిద్రమాత్రలు వేసుకొని అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన స్థానికులు అతడిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. ప్రస్తుతం చంద్రశేఖర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అతడిని వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ పరామర్శించారు. ఆయన వెంట బుద్దె శ్రీనివాస్, దినేశ్, రాజేశ్, సాంబయ్య, రవీందర్‌రావు, జితేందర్, సతీశ్, అనిల్ ఉన్నారు. కాగా, బుద్దె పెద్దన్నపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడి భార్య స్రవంతి ఎనుమాముల పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఆదమరిస్తే యమపురికే..

- జనగామలోని రహదారిపై ప్రమాదకరంగా గొయ్యి
- ఇప్పటికే పలు ప్రమాదాలు
- పట్టని ఆర్‌అండ్‌బీ అధికారులు

జనగామ బస్టాండ్‌కు వెళ్లే రహదారిలో ప్రమాదకరంగా ఉన్న గొయ్యి

జనగామ చౌరస్తా, మే 16 : జిల్లా కేంద్రంలోని హనుమకొండ రోడ్డు నుంచి బస్టాండ్‌కు వెళ్లే మార్గంలో పాత జలజ వాటర్ ప్లాంట్ పెద్ద మోరీ వద్ద ప్రధాన రహ దారి కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో పెద్ద గొయ్యి ఏర్పడింది. ఈ రహదారిపై వెళ్తున్న వాహనదారుల్లో పలువురు ఇప్ప టికే ప్రమాదాలకు గురై దవాఖానల పాలయ్యారు. ప్రధాన రహదారిపై పెద్ద గొయ్యి ఏర్పడినా ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్డు మర మ్మతుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాహన దారులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ ప్రమాదాలు జరుగ కుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేసి నెలలు గడు స్తున్నా స్పందించడంలేదు. కుంగిపోయిన ఈ రహదా రిపై నుంచి లారీలు, బస్సులు, కార్లు, ఇతర భారీ వాహ నాలు వెళ్తున్నాయి. మరోవైపు ఈ రోడ్డు రోజురోజుకూ మరింత కుంగిపోతూ గొయ్యి పెద్దగా మారుతున్నా సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టకపోవ డంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధి కారులు స్పందించి గొయ్యిని పూడ్చి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.